

# శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

## మంత్రి దామోదర్ రాజనర్సింహ







### ఘనంగా సీతారాములు కళ్యాణ మహోత్సవం

### వేడుకలలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ

**అందోల్, ఏప్రిల్ 6 సిరి న్యూస్**

అందోలు నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీ రామ నవమి వేడుకలు అంగ రంగ వైభవంగా భక్తి శ్రద్దలతో భక్తులు జరుపుకున్నారు. నియోజక వర్గంలో ఆయా మండలాల్లో హనుమాన్ దేవాలయాలు, శ్రీరామ మందిరాల్లో సీతారాముల కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జోగిపేట పట్టణంలో నిర్వహించిన కల్యాణోత్సవ వేడుకలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎంపీ బీబీ పాటిల్‌లువేర్వురుగా హజరయ్యారు.నియోజకవర్గ కేంద్రమైన జోగి పేట పట్టణంలో పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద 17వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు%–%రాధిక దంపతులు, వీర హనుమాన్ దేవాలయం వద్ద నలుగురు దంపతులు, శ్రీ రామ మందిరం వద్ద 11 మంది దంపతుల చేత సీతా రాముల కల్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చరణలతో జరిపించారు.ఈ మూడు దేవాలయాల్లో నిర్వహిం చిన వేడకలకు మంత్రిదామోదర్ హజరుకాగా, ఆయనకు ఆయా దేవా ల యాల కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పబ్బతి హను మాన్ దేవాయలం వద్ద మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, వీర హను మాన్ దేవాలయం వద్ద మాజీ కౌన్సిలర్ పి.గోపాల్ రావులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. పబ్బతి హనుమాన్ దేవాయలం వద్ద గత రెండేళ్లుగా భక్తులు వేలాది మంది హజరవుతుండడంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. జోగిపేట పట్టణంలో మూడు దేవాలయాల్లో కల్యాణోత్సవాలు నిర్వహించడంతో పట్టణమంతా శ్రీరామ నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు ఎం.మల్లిఖార్జున్, గంగాజోగినాథ్, డీబీ.నాగభూషణం, మాజీ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, రంగ సురేష్, రేఖాప్రవీణ్, డి.శివశంకర్, ఆర్.ప్రదీప్‌గౌడ్, శరత్‌బాబు, గాజలు నవీన్, వి.వెంకటేశం, గాజుల ధనలక్ష్మి అనిల్, వివిధ పార్టీల నాయకులు ఆర్.ప్రభాకర్‌గౌడ్, మహేష్‌యాదవ్, వెంకటేశం, యాదగిరిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ రాముడు ఆదర్శప్రాయుడు: మంత్రి దామోదర్ రాజనర్సింహ..**

శ్రీరాముడు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలువాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. నీతికి.. నిజాయితీకి...నిబద్దతకు, తండ్రి మాటకు కట్టుబడిన వ్యక్తిత్వ తానికి నిదర్శనం శ్రీరామ చంద్రమూర్తి ఒక్కరేనన్నారు. ఆయన పాటిం చిన సిద్దాంతాలను, లక్షణాలను ప్రతి ఒక్కరు అలవర్చుకుని ధర్మ బద్దంగా జీవితాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. శ్రీరాముడు కల్యాణోత్సవంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు.

### శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

శ్రీరామనవమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని ప్రసిద్ధ పబ్బతి హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహో త్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈవేడుకలలో మంత్రి దామో దర్ రాజనర్సింహ పాల్గొన్నారు. మంత్రికి ఆలయ అర్చకులు సంప్ర దా యబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ పరిసర ప్రాం తం లో భక్తుల సందడి నెలకొంది.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. రాముని ధర్మపరాయణత, నిజాయితీ, ప్రజల పట్ల ప్రేమ భక్తులు జీవితంలో అనుసరించాల్సిన అంశాలన్నారు. అలాంటి మహ నీయుని కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు.సీతారాముల కల్యాణం కార్యక్రమం వైభవంగా సాగింది. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహిం చారు. రామానుజాచార్యుల సాంప్రదాయం ప్రకారం, వేద మంత్రాల నడుమ సీతారాముల కల్యాణం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పా ల్గొని ఈ వేడుకను వీక్షించారు. కళ్యాణానంతరం పూజలు, తీర్థ ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

### స్వామి,అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**నారాయణఖేడ్ ఏప్రిల్ 6 (సిరిన్యూస్)**



నారాయణఖేడ్ పట్టణలో అతిపురాతన సుప్రసిద్ధ దేవాలయం రాం మందిర్‌లో ఆదివారంశ్రీరామనవమి వేడుకలు జరిగాయి. కళ్యాణో త్స వంలో స్వామివారికి, అమ్మవారికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూశ్రీరామచంద్ర స్వామి వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. . అతి పురాతనమైన రామాలయ నిర్మాణానికి 50 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అలాగే కంగ్టీ శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయానికి, కళ్యాణ మండపానికి,బోరంచ గ్రామ సంగమేశ్వర ఆలయ నిర్మాణానికి ,అనంతసాగర్ గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వా మి ఆలయ నిర్మాణానికి కూడా నిధులను మంజూరు చేయించి ఆల యాల నిర్మాణాలకు కృషి చేస్తున్నా మన్నారు. గతంలో ఏ నాయకు డు కూడా దేవాలయాల గురించి పట్టించుకోలేదన్నారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను మాత్రం తెలంగాణ ప్రభుత్వం, ఎం డోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానన్నారు. కరణ్ గజేంద్రం మహారాజ్ ప్రవచనం ఆకట్టుకుం ది. . అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, దారం శంకర్ సెట్, మాజీ కౌన్సిలర్, వివేకానంద, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

## అందరిపై శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

**సిద్దిపేట, ఏప్రిల్ 4 సిరి న్యూస్ః**



సీతారాముల ఆశీస్సులతో ఈ దేశం, రాష్ట్రం అభివృద్ధి వైపు పయ నించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకు న్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని పలు ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సిద్దిపేటలోని రామాయలంలో కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు.లింగారెడ్డిపల్లిలో, సిద్దిపేట పారుపల్లి వీధిలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు, పుస్తెమట్టెలు సమర్పిం చారు. సిద్దిపేట రేణుకానగర్, పారుపల్లి వీధిలోని రామరాజు రావిచెట్టు హనుమాన్ దేవాలయం, గంజి హనుమాన్ దేవాలయంలో జరిగిన కల్యాణోత్సవంలో, సిద్దిపేట పట్టణం నాసర్‌పురా హనుమాన్ దేవాలయంలో, ప్రశాంత్‌నగర్, సుభాష్ నగర్, సంతోష్ నగర్, వడ్డెర కాలనీ, రూరల్ పోలీస్ స్టేషన్, లెక్చరర్ కాలనీలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవాల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు.